# లలిత

కిటికీలోంచి రోడ్‌వైపు చూస్తూ గదిలో కూర్చున్న లలితను ఓ మనోహరదృశ్యం ఆకట్టుకున్నది. అందంగా ఉన్న భార్యాభర్తలు నడిచి వెళుతున్నారు ఏ సినిమాకో, మరెక్కడకో. ఆ భార్య చేతిలో పండంటి బాబు కేరింతలు కొడుతున్నాడు. తన సర్వస్వం బాబేనన్నట్లు మురిసిపోతూ చూస్తున్నదామె వాడివైపు. ఇదంతా గర్వంగా చూసుకుంటూ ప్రక్కనే హుందాగా నడుస్తున్నాడు ఆమె భర్త.

"తనకీ జన్మకా అదృష్టం లేదుకదా!" అని కుమిలి కుమిలి దుఃఖించింది లలిత. మావయ్య వల్ల మలినపడిన తన శరీరాన్ని మరొకరికప్పగించటానికి ఇష్టపడని లలిత అవివాహితగానే ఉండిపోయింది.

ఆమె తమ్ముళ్లు పెళ్ళిళ్లయి ఉద్యోగరీత్యా వేరే ఊళ్లలో స్థిరపడిపోయారు. ముసలితల్లి మాత్రం లలితవద్దే ఉంటుంది.

ఆమె మావయ్య వేరే కులపు వితంతువుని ప్రేమించి (కాదు కామించి) పెళ్ళిచేసుకున్నాడు. ఆవిడ వద్ద తన మోసపు పప్పులు ఉడక్కపోవటంతో.

తనెన్నడూ మర్చిపోలేని గతంలోకొకసారి తొంగిచూసింది లలిత మనసు.

★ ★ ★

"లలితా! మామయ్య పిలవటం లేదూ ఇందాకట్నించీ. వెళ్ళవేం?" కసిరింది సుశీల పిండి రుబ్బుకుంటూ లలితను.

"అమ్మో! నాకు సిగ్గు, నే పోను" గారాలు పోతూ అన్నది ఐదేళ్ల లలిత తల్లి వాటుగా నిలబడి.

మిలటరీ మామయ్యంటే లలితకు విపరీతమైన భయం. మిలటరీలో పనిచేసే సుశీల తమ్ముడు రవి సంవత్సరానికి ఒకసారి వస్తాడు సెలవులకు. సెలవుల రెండు నెలలూ ఈ అక్క, బావల వద్దే ఎక్కువగా గడుపుతాడు. మిగిలిన అన్నయ్యలకు ఆస్తిపాస్తులెక్కువే ఉన్నా, అభిమానాలు తక్కువ. డబ్బున్నా లేకపోయినా ఆప్యాయంగా చూసే సుశీలక్క అంటే రవికి ప్రాణం.

లలిత ఎర్రగా, బొద్దుగా, ముద్దుగా ఉంటుంది. రవికి ఈ పిల్లంటే చాలా ఇష్టం. దగ్గరకు పిలిస్తే సిగ్గు సిగ్గంటూ వచ్చేది కాదు. తీరా సెలవులయిపోయి ఇంక వెళ్తాడనగా మాలిమి అయ్యేది రవికి.

లలితకు ఐదేళ్లే అయినా తెలివితేటలు ఎక్కువ, పెద్ద పెదనాన్న పొట్టమీద కూర్చోని, "శరణాభవ కరుణామయ" అంటూ ముద్దుగా తరంగాలు పాడేది.

ఒకసారి ఏవో పనులమీద వాళ్ల నాన్న కనిగిరి వెళ్తుంటే గొడవచేసి తనూ వెళ్లింది. "భక్తపోతన" "మదాలస" సినిమాలు చూశారక్కడ. మర్నాడు కనిగిరి నుండి బస్‌లో బయల్దేరారు. బస్‌దిగి, మాగాణి గట్ల వెంట ఊర్లోకి నడిచి వస్తున్నారు. మోటబావి ప్రక్కగా తుమ్మచెట్లకు వేల్లాడుతున్న గిజిగాడిగూళ్లను ఆసక్తిగా చూస్తూ నడుస్తోంది లలిత.

"అమ్మా!" భక్తపోతనలో లక్ష్మిలాగా అవుతావా? "మదాలస"లో గయ్యాళి పాత్రలాగా అవుతావా పెద్దయింతర్వాత నువ్వు అనడిగారు లలిత తండ్రి శ్రీనివాసరావు గారు.

"నేను లక్ష్మి లాగానే మంచిదాన్నవుతాను నాన్నా" అంది లలిత తడుముకోకుండా. పొంగిపోయింది ఆ తండ్రి మనసు.

ఇంటికిరాగానే తల్లి స్నానం చేయించి, జడ వేయబోతూ ఉంటే "నాకు ప్రక్క పాపిట వద్దమ్మా! "భక్తపోతన" సినిమాలో లక్ష్మిలాగా మధ్యపాపటే తియ్యవే" అని అలాగే తీయించుకుంది. ఆ తర్వాత అలాగే వేసేది. ముసల్దాన్లాగా ఇప్పటినుంచే నీకెందుకే అలాగా అని తల్లి కోప్పడేది.

లలితవాళ్ల నాన్నగారు నియమనిష్టలు ఎక్కువగా కలవారు. రెండుమూడు తరాలుగా ఆ ఇంట్లో కల్గిన ఆడపిల్ల లలిత. పెదనాన్నలందరికీ తగని ముద్దుగారాలు. లలిత నాన్న ఆమెకు సీత, సావిత్రి, దమయంతి, అనసూయ, మొదలైన పతివ్రతల కథలు చెప్పేవారు. ఆమెను ఇంగ్లీషు చదువులు చదివించకుండా "అమరం" నేర్పించాలని ఉండేదాయనకు. రామాయణా, భారతాలు అర్థాలు చెబుతూ చదివించేవారు.

లలితకు వాళ్ళ నాన్న గారు చెప్పిన పతివ్రతల కథలు, నీతి కథలు మనస్సులో బాగా నాటుకుపోయాయి.

లలితకు ఎనిమిదేళ్లు వచ్చాయి. ఎప్పటిలాగే రవి వచ్చాడు సెలవులకు. ఎన్నో రంగురంగుల రిబ్బన్లు, గౌన్లు, తమాషాగా ఉండే ఆటవస్తువులూ తెచ్చాడు. కొన్ని ఇక్కడ ఇచ్చాడు. మరికొన్ని మిగతా అక్కయ్యల పిల్లలకూ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆ ఊరికి ఐదారు మైళ్ల దూరంలోనే ఉండే వాళ్ల ఊళ్లకూ బయల్దేరాడొకరోజు. మార్గమధ్యంలో "లలితను బాగా చదివించాలక్కయ్యా" అన్నాడు రవి సుశీలతో.

పచ్చిమిరపతోటల్లోని ముద్దబంతిపూలు, కారబ్బంతిపూల వాసనను ఆస్వాదిస్తూ, దాని ప్రక్కనే ఉన్న కొండమల్లెపూలు, రేగుపండ్లూ కోసుకుంటూ ఉన్న లలిత ఈ మాటలు విని ఉలిక్కిపడింది.

లలితకు చదువంటే భయమని కాదు. కానీ, ఇంగ్లీషు చదువులంటేనే భయం ఆమెకు. ఎందుకో కారణం తెలిసేది కాదు. పైగా హైస్కూలులో చేరాలంటే పొరుగూరు వెళ్లాలి. రాను, పోనూ పన్నెండు మైళ్లు నడవాలి మగపిల్లలతో

శ్రీగిరిరాజు విజయలక్ష్మి

కలిసి. ఆడపిల్లలెవరూ రారు. మగపిల్లలతో వెళ్లటం నాన్నకిష్టముండదు. తనకూ అంతే.

నాలుగురోజులు లలితావాళ్ల పిన్నమ్మ వాళ్లింట్లో ఉండి తిరిగి వచ్చేశారు.

మామయ్య ఇంకో వారం రోజులలో వెళ్ళిపోతాడు. దిగులుగా ఉంది లలితకు. మామయ్య ఎన్నో హిందీ పాటలు నేర్పేవాడు. భాగా పాడేవాడు కూడా. "మేరీయాద్ మేతుమ్‌న ఆ సూబహోనా" అనే పాట లలితకెంతో ఇష్టం. అర్థం కూడా చెప్పేవాడు.

మామయ్య దగ్గర ఎంతో మంచి వాసన వస్తుందో! తలకు ఏమిటో తెల్లగా, వెన్నలాగా ఉండేది రాసుకునేవాడు. బట్టలు కూడా ఎంతగా బాగుండేవో! చొక్కాలయితే మరీనూ పాము కుబుసంలా ఉండేవి.

"లల్లీ! నా దగ్గర పడుకోవే ఈ రోజు. రేపే నేను ఊరికెళ్తాను గదా!" అంటూ పిలింవాడు ఒకరోజు.

"ఛ! పరాయి వాడిదగ్గర పడుకోవటమా!" అని ఈసడించుకుంది మనసులో నాన్నచెప్పిన పతివ్రతల కథలు మెదిలి.

"వెళ్లవే! వాడంత సరదాపడుతుంటే. వాడున్నన్నాళ్లూ ఇట్లా బెట్టుచేస్తావు? వాడు వెళ్ళిపోగానే బిక్కమొహం వేసుకుని దిగులుగా ఉంటావు పదిరోజులుదాకా" అన్నది సుశీల.

ఆ రాత్రి మామయ్య దగ్గరే పడుకుంది లలిత. కానీ నిద్రపోతే ఒట్టు. మామయ్యేమిటి? అలా దగ్గరగా వత్తుకుంటాడు. నాన్న, పెదనాన్నల దగ్గర పడుకున్నట్లుగా లేదామెకు.

గౌను పైకెత్తి ఏమిటేమిటో చెయ్యబోతున్నాడు ఫీదరగా. ఒళ్లంతా భయంతో తిమ్మిరెక్కినట్లువుతోంది. ఈ అమ్మోకతి! మధ్యలో ఏమీ తెలీదు. "ఛీ మామయ్యో రాక్షసుడు." నాన్నా వాళ్లు తప్ప మిగతా మగవాళ్లంతా అలాగే ఉంటారేమో అన్పించింది లలితకు. గబుక్కున మంచం దిగి, నాన్నదగ్గరకొచ్చి పడుకుంది.

నాన్న ఒకసారి అమ్మతో అన్నమాటలు గుర్తొచ్చాయి. పదో ఏటనే తనకు పెళ్లి వేస్తారట. ఆ వచ్చే భర్త కూడా మామయ్యలాగే వేస్తాడేమో! పెద్ద జుట్టుముడి, పంచకట్టుకున్న ఒక అస్పష్టమైన ఆకారం ఆమె మనసులో మెదలి, గాభరాగా అన్పించింది. వాళ్ల ఊళ్లో అందరికి జుట్టుముడులే. ఎవరో కొందరు కుర్రాళ్లకు తప్ప. మామయ్యకు క్రాపు ఉండేది.

నాన్న వాళ్ల జుట్టు దువ్వి జడలు వేసి ఆదుకుంటుండేది లలిత ఎప్పుడూ. నులకమంచాల



తాళ్లు తెగితే వాటికి జెడలల్లేది.

లలితకు తొమ్మిదో ఏడు వచ్చింది. అకస్మాత్తుగా జబ్బుచేసి వాళ్ల పెద్ద పెదనాన్నగారు పోయారు. ఆయనే ఇంటికి పెద్ద దిక్కు. ఇంకో పెదనాన్న భార్య గయ్యాళి, దుర్మార్గురాలు. ఇంట్లో ఏ పని ముట్టుకునేది కాదు. లలిత తల్లి సుశీలే మైలపని, మడిపని, వచ్చిపోయే అతిథులకు వండి, వడ్డించటం, వడ్లు దంచటం లాంటి పనులన్నీ యంత్రంలా చేస్తుండేది.

సుశీల కష్టం చూడలేక ఎప్పుడన్నా చిన్న పెద్దనాన్న నోరువిప్పి ఏదైనా పన్లు చేయమన్నా అలిగి ప్రయాణం కట్టేది. ఆమె నెలల తరబడి వచ్చేది కాదు. బ్రతిమాలుకుని, పిల్చుకుని, పిల్చుకొస్తుండేవారు ఆయన ఆవిడను.

ఆవిడకు ఆరుగురూ మగపిల్లలే, ఆడపిల్లలు తనకు లేరని లలిత అంటే చిన్నతనం నుండీ ఈర్ష్య ఆమెకు. చాటుమాటుగా గిల్లీ, గిచ్చీ ఏడిపిస్తుండేది లలితను.

పెద్దాయన పరంధామయ్యగారు పోగానే ఆవిడలోని స్వార్థం విజృంభించింది. పిల్లల చదువులంటూ బస్తీలో కాపురం పెట్టించింది. చదువుల పేరిట సిన్మాలనీ, షికార్లనీ జల్సాచేసి, అప్పులు చేసేవారక్కడ. తిండిగింజలు డబ్బుల రూపంలో అక్కడకు చేరుతుండేవి.

లలిత వాళ్ళ నాన్నకు ఎప్పుడూ పూజ, స్కూలు గొడవలు తప్ప ఇవేమీ పట్టేవి కాదు. ఆయన మనసు ఇతరులలోని చెడునెప్పుడూ గుర్తించేది కాదు. అందరూ తనలాంటి మంచి వాళ్లేననుకునేవారు.

ఇక్కడ లలితావాళ్లు తినీ, తినకా ఏడాదిలో వచ్చే నాలుగయిదు తద్దినాల ఖర్చులు భరించలేకా పసవ్తలతో కాలం గడిపేవారు తరచూ.

లలిత తల్లి సుశీల భర్త ననుసరించి వెళ్లే మనిషి. ''మీరు కాస్త పట్టించుకోగూడదా!'' అని భర్తకు చెప్పే ధైర్యం లేదు. ఎందుకంటే ఆయనకు తన అన్నా, వదినెల మీద అపారమైన నమ్మకం, గౌరవం ఉండేవి. జీతం కూడా ఆయన సంతకం పెట్టేవరకే. డబ్బు మాత్రం లలిత వాళ్ల పెదనాన్న వాళ్లే తీసుకునేవారు.

వేళకు తినగా, అదే బలమైన తిండి కాకపోవటం వల్ల జబ్బుపడ్డారు లలిత తండ్రి. మరో రెండు సంవత్సరాలకు లోలోపల తినివేసిన టి.బి. ఆయనను కబళించి వేసింది.

లలిత పెద్దమ్మ రంగంలోకి దిగింతర్వాత, ఆయన బ్రతికున్నప్పుడు పైకి ఎంతో ప్రేమలు ఒలకబోసిన ఆవిడ, ఆయన పోయిన పదిరోజులన్నా కాకముందే లలిత వాళ్ళను వేరు కాపురం పెట్టించింది.

లలిత తల్లి అమాయకురాలు. లోకజ్ఞానమెరుగనిది. లలితనూ, లలిత తర్వాత బాగా ఎడంగా పుట్టిన ఇద్దరుమగపిల్లలనూ పెట్టుకుని దయతలచి తోడికోడలు ఎప్పుడు పడితే అప్పుడు, ఏం పెడితే అది తింటూ తన తండ్రి, మిగతా అన్నయ్యలూ, ''కర్మకాండ'' జరిగేనాటి కొచ్చే వరకూ అలాగే గుడ్ల నీరు దిగమింగుకుంటూ కాలం గడిపింది.

లలిత పెద్దమ్మ బస్తీలో ఉండి చేసిన అప్పులన్నీ ఆస్తులతో సమంగా పంచమని గొడవచేసింది. లలిత నాన్న చిన్నతనంలో ఎవరికో దత్తుపోయారు కాబట్టి ఆస్తులేమీ వాళ్ళకు రావని లా పాయింట్లు లేవదీసింది.

ఆ ఊరి వైశ్య ప్రముఖుడు లలిత నాన్నగారితో ఒకప్పుడు ''మహాభారతం'' చదివి వినిపించుకున్నారు. దానికి గాను ఆయన వద్దంటున్నా వినకుండా రెండెకరాలు మంచి పొలం ఉదారంగా లలిత నాన్నగారికి వ్రాసిచ్చారు.

ఆ పొలం అమ్మి ఈ అన్యాయంగా నెత్తిన పడ్డ అప్పులు వదిలించుకున్నారు లలితవాళ్లు. చివరకు శ్రీనివాసరావు గారి మంచితనం, తమ పిల్లలకు ఆయనెంతో శ్రద్ధగా చెప్పిన చదువులకు కృతజ్ఞతాభావంతో ఊరి పెద్దలంతా కలిసి లలిత పెద్దమ్మకు నచ్చచెప్పి ఒక ఎకరం పొలం, ఆ పెద్ద లోగిలిలోనే ఒక గది ఇప్పించి వారికి వసతి కల్పించారు.

రెండేళ్లు గడిచాయి. సెలవులకు వచ్చాడు రవి మళ్లీ. ''అక్కయ్యా! ఇక్కడ ఉండి చేసేదేముంది? లలితను చదివిద్దాం. ఇంకా తర్వాత చిన్నవాళ్లు మగపిల్లలున్నారయే. ఇక్కడే ఉంటే వీళ్ల భవిష్యత్ ఏం కాను?'' అని హితబోధ చేసి హైస్కూలులో చేర్పించాడు. వాళ్ల పెదనాన్న కొడుకు రాంపండూ, రెడ్డి బజారులో ఉండే రామకృష్ణారెడ్డితో కలిసి రెండు వాగులు దాటుకుని వెళ్ళి వస్తుండేది లలిత. పొలాల్లో పనిచేసే రైతులు ''నీకెందుకు తల్లీ ఈ కష్టాలు పంతులు గారు ఉన్నప్పుడు గడప దాటి బయటకొచ్చెరుగరు మీరు. అయినా మనూళ్లో ఆడపిల్లలెవరన్నా ఇలా కష్టపడుతున్నారా?'' అనేవారు లలితతో

ఒక శనివారం నాడు స్కూలు వదలగానే పొలాల్లో గుండా నడచి వస్తున్నారు లలితవాళ్లు. గొర్రెలు కాసుకొనేవారు వీళ్లను చూసి ముల్లుగర్రలు చేతబట్టుకొని పరుగెత్తుకుంటూ వచ్చి వీళ్లముందు ఆగారు. బలంగా పొడుగ్గా ఉండే రెడ్డి పెద్ద పెద్ద అంగలు వేసుకొని నడుస్తూ [illegible] దూరం వెళ్లిపోయాడు. అతనూ లలిత తల[illegible] వద్ద 5వ తరగతి వరకూ విద్యనభ్యసించిన[illegible]. రాంపండూ, లలిత మాత్రమే ఉన్నారు. లలిత భయపడిపోయి ''నాబుట్టలోలకులు ఇచ్చేస్తాను. మమ్మల్నేమి అనకండి'' అని బ్రతిమాలింది వాళ్లను. అవి వద్దు డబ్బులివ్వండి అన్నారు వాళ్లు. మా వద్ద ఒక అణా మాత్రమే ఉంది అది

## తట్టుకోనగలరా?



నగ్మా నటిగా చాలా సంచలనాన్ని సృష్టిస్తోంది. అయితే ఈ సంచలనం తన నటన ద్వారా కాదు— చిత్రాల్లో ధరిస్తున్న దుస్తుల ద్వారా 'యాల్ గార్' చిత్రంలో బికినీ ధరించిన నగ్మా పాల్గొన్న 'హాట్ హాట్' సన్నివేశాన్ని గురించి హిందీ పరిశ్రమ అంతా చెప్పుకుంటున్నారు.

పూజాబేడీలు, కరిష్మాకపూర్లూ నగ్మా దెబ్బకి తట్టుకోగలరా? అంటున్నారంతా.

తీసుకొని వదిలేయండి అన్నారు లలితా, రాంపండు. అవి తీసుకుని వెళ్ళిపోయారు వాళ్ళు. నవ్వుకుంటూ ఈ సంఘటన జరిగింతర్వాత ఇంకేం జరుగుతుందోనని భయపడి, స్కూలు ఉన్న ఊళ్ళోనే కాపురం పెట్టారు లలితావాళ్ళు.

లలిత ఇంగ్లీషు అంటే భయపడటాన్ని తగ్గించుకుంది చాలావరకు. తను బాగా చదువుకోవాలి, తమ్ముళ్లను చదివించి వృద్ధిలోకి తేవాలి. భయపడుతూ కూర్చుంటే రోజులు గడవవు కదా! అని నిశ్చయించుకుంది దృఢంగా.

రవి పంపే డబ్బుతో పొలంలో వచ్చే ధాన్యంతో కాలం గడపేవారు లలితావాళ్ళు.

లలిత అన్నింటిలోనూ ఫస్టే. చక్కగా పాటలు పాడేది. ఆటలలో ఉత్సాహంగా పాల్గొనేది. చక్కగా డ్రాయింగ్ వేసేది. చదువులో క్లాసులో ప్రథమంగా ఉండేది. ఫోర్తుఫారంలోకి వచ్చింది. తమ్ముళ్లిద్దరూ ఫస్ట్ ఫారమ్‌లో చేరారు.

"ఏయ్! లలితా! ఈ సారి నాకు తెలికుండా ఫీజుకట్టకు. క్రితంసారి అలాగే చేశావ్! ఒకచోటే అందరం ఉంటే ఖర్చులు కలిసొస్తాయి. తిండికీ, అన్నింటికీ నాకూ ఇబ్బంది ఉండదు" అని చెప్పి వెళ్ళాడు రవి మామయ్య సెలవులకొచ్చినప్పుడు. నెలనెలా డబ్బులు లలిత పేరుతో పంపేవాడు అదో గొప్పగా ఉండేది లలితకు.

రవి అగ్రిమెంట్ పూర్తికాగానే మిలిటరీ నుండి వచ్చేసి, హైదరాబాదులో ఒక ప్రైవేట్ కంపెనీలో చేరాడు. అందుకే అంతా ఒకచోట ఉండాలని అతని ఉద్దేశము.

లలితకు హైదరాబాద్ వెళ్ళాలంటే భయం, బెరుకు. ఆ నగరాన్ని గురించి చదవటమే కానీ, అదెలా ఉంటుందో స్కూల్లో తనతోటి వారి ప్రవర్తన ఎలా ఉంటుందో తెలీదు. తనా పల్లెటూరుది. వాళ్లెంత ఫ్యాషన్‌గా ఉంటారో! తనని చూసి వెక్కిరిస్తారేమో! ఇలా బస్తీ గురించిన భయాలతో సతమతమవుతుండేది లలిత.

లలితకింకో భయం కూడా ఉన్నది. మామయ్య చూపులూ చేష్టలూ ఇబ్బందిగా ఉండేవామెకు. ఇక్కడయితే అతనున్నన్నాళ్లూ ఎలాగో తప్పించుకు తిరిగేది. అక్కడ కలిసే ఉండాలే ఎలాగ! అని ఆమెకు చింత.

తనకంటే వయసులో బాగా పెద్దయిన రవి మామయ్యంటే లలితకు గౌరవం. ఇంకా పెళ్లి చేసుకోకుండా తమ కుటుంబం కోసం పాటుపడుతున్నాడని ఎంతో కృతజ్ఞత. అతను తనను చేసుకోవాలని అమ్మకూ ఉండేది. ఆ ఊళ్ళో కూడా అందరూ అలాగే అనేవారు. "ఏదో

## నగ్నంగానా? అమ్మో!!



శిల్పా శిరోద్కర్‌ని 'సైఫ్ ఇన్ పెహ్‌చాన్' చిత్రంలో నగ్నంగా (వీపు మాత్రమే కనిపించేట్టుగా) ఓ సన్నివేశంలో నటించమని చిత్ర దర్శకుడు దీపక్ శివ్‌దాసాని కోరాడు. అందుకామె అంగీకరించలేదు. అయితే మరో వీడియో చిత్రానికి ఎక్స్‌పర్ట్ లెన్స్‌మన్ శంతనుషిరాయ్ శిల్పను ఎన్నుకున్నాడట. శిల్ప చాలా సెక్సీగా వుంటుంది, చాలా ప్రతిభగలది కూడా అన్నాడట.

తండ్రిపోయిందగ్గర్నుండీ వాళ్ళనాదుకున్నాడు. పిల్లను చేసుకుంటే ఆ కుటుంబం ఒక ఒడ్డున పడుతుందనుకునేవాళ్లు వాళ్ల శ్రేయోభిలాషులు ఇవన్నీ లలితకు చికాకుపుట్టించేవి. తను చదివిన శరత్‌బాబు రాసిన బెంగాలీ నవలలోని హీరోలాగా (తెలుగు అనువాదాలు)సుకుమారంగా తన భర్త ఉండాలని ఊహించుకునేదామె. కానీ మామయ్యలాగా కండలు తిరిగిన వస్తాదుని కాదు అనుకునేది.

అన్నీ మనమనుకున్నట్లుగా జరిగితే కాలమహిమ గురించి చెప్పుకోవాల్సినదేముంటుంది?

వయసొచ్చి అందంగా ఆకర్షణీయంగా ఉండే లలితపై పడ్డాయి ఎదురింట్లో అద్దెకుండే పోకిరీ కుర్రాళ్ల కళ్ళు. లలిత మంచితనం వల్ల ఇన్నాళ్లూ వీళ్ల అల్లరితనం బయటపడలేదు. కానీ ఒక రోజు...

అమావాస్య కావటం వల్ల చిమ్మచీకటిగా ఉంది. ఎందుకో నిద్రపట్టడం లేదు లలితకు. ఇంతలో ఎవరో గోడదూకిన చప్పుడైంది. గుండె ఝల్లుమన్నదామెకు భయంతో. "సుశీలా! మీ అమ్మాయిని లేపు, చెప్పినట్లు వినకపోయావో ఈ ఊళ్ళోనే లేకుండా అల్లరిపాలు చేస్తాం" అంటూ అమర్యాదగా బెదిరిస్తున్నాడో జులాయి వెధవ. లలిత ఒంట్లో రక్తం గడ్డకట్టుకుపోయినట్లయింది. ఒళ్లంతా చెమటలు కమ్ముకున్నాయి. అమ్మది పాతచీర కప్పుకొని తమ్ముళ్ల దగ్గర పడుకున్నది తను. చీరలో నుండి నెమ్మదిగా చూసింది.

"శంకరం బాబూ! మా లలిత సంగతి తెలిస్తే ఎందుకండీ అల్లరి పెట్టాలని చూస్తారు! అది నిప్పులాగా బ్రతకాలనీ ఏవోవో అనుకుంటూ ఉంటుంది నాయనా! దాని జీవితం నాశనం చెయ్యొద్దు. వెళ్ళండి! మీకు దణ్ణం పెడతాను" అంటూ బతిమాలుకున్నది సుశీల. వాడు వినిపించుకోలేదు. తన వేపుకు రాబోతున్నాడు. అమ్మ అడ్డుకున్నది. "కావాలంటే మీ కోరికలకు నేను సిద్ధమవుతాను. కానీ లలితమ్మను ఏం చెయ్యొద్దు బాబూ!" అని మొరపెట్టుకున్నది. వాడేం మాట్లాడలేదు.

సుశీల వితంతువైయిందనేగాని ఆమె అందం కాముకులకు కళ్లపంటగానే ఉండేది.

పడమటింట్లోంచి ఏవో చప్పుళ్ళు మూలుగులు వినిపించాయి. లలితకంతా అర్థమయింది. మెదడు మొద్దుబారినట్లయింది. అమ్మ ఎంతో సాధ్వి అని ఊళ్లో చాలా పేరుండేది. సీతాదేవిలాగ భర్తకోసం ఆ కుటుంబం కోసం ఎన్ని కష్టాలోపడిందనీ! తనకోసం ఈనాడు ఎవరో జులాయి వెధవకు శీలాన్ని అర్పించుకుంది. ఎంత త్యాగం చేసింది? అమ్మా! అయ్యో అనుకుంటూ నిస్సహాయురాలిలా కుమిలికుమిలి ఏడ్చింది లలిత.

కొన్ని నెలలు గడిచాయి. అమ్మలో ఏదో మార్పు కనిపెట్టింది లలిత. ఎవరో మొరటు స్త్రీ వచ్చి, ఏదో చేసింది సుశీలకు. ఆవిడ జబ్బుపడింది. చిక్కిపోయింది. ఆ కుర్రవెధవలు లలితను చూడటం మానేశారు. వాళ్లకు కావల్సింది సుశీ

లద్వారా దొరికిందిగా వంతులవారీగా.

తనకోసం త్యాగం చేస్తూ కొవ్వొత్తిలా కరిగిపోతున్న తల్లి మొహం చూడలేకపోయేది లలిత.

ఈ సారి ఫీజు కట్టకూడదు. బస్తీ అనే భయంతో ఫీజుకట్టి ఆ ఏటి కెలాగో తప్పించుకోవచ్చని ఊహ ఉన్న లలిత మామయ్యతో హైదరాబాదు వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నది. లేకపోతే తన తల్లి తనకు దక్కదు. అనారోగ్యంతో ఆ దుర్మార్గుల కామవాంఛల తాకిడికి కుళ్లిపోతుంది అని ఆలోచించిందామె.

లలిత వాళ్లను హైదరాబాదు తీసుకొచ్చేశాడు రవి. రైల్వేస్టేషన్‌లో అంత జనాన్ని చూసి కళ్లు తిరిగిపోయాయి లలితకు. ఎలా ఇమడగలనబ్బా! ఇంత జనసందోహం ఉన్న ఈ ఊళ్లో అని గాభరాపడిపోయిందామె.

రోజులు చాలా ఇబ్బందిగా గడిచేవి లలితకు. ఎందుకు పుట్టాను? ఎందుకు బ్రతుకుతున్నాను? ఏమిటో ఈ జీవితం? విరక్తిగా అనుకునేది లలిత.

''ఏయ్! ఏమిటా పమిట బిగించుకోవటం, ఆ నడవడం అట్లాగే పల్లెటూరి గబ్బిలాయిలాగ. ఆ శ్రీధర్ చెల్లెలు వాళ్లు చూడు ఎంత ఫ్రీగా ఉంటదో! ఒట్టి మొద్దు!'' మామయ్య విసుక్కొనేవాడు బజారుకెళ్ళినప్పుడు.

''ఏమిటా ఆ శ్రీధర్ (మామయ్య ఫ్రెండ్) వాళ్ల చెల్లెలు నాగరికత మగవాళ్లమీద ఎగబడటమా''

మామయ్యకోసం మగవాళ్లకంటే ఆడవాళ్లే ఎక్కువగా వస్తారేంటి? ఆ వికవికలు పకపకలు ఏమిటి? అసభ్యంగా! పెళ్లికాని ఆ ఆడపిల్లలకంత విచ్చలవిడితనమేమిటి? మామయ్యంటే.... కొంత కొంత అర్థం కాసాగింది లలితకు. పెళ్ళిలేకపోయినా నాలుగురకాల రుచులు చవిచూస్తున్నాడు. ఇటువంటివాడిని తనకు కట్టబెట్టాలని చూస్తున్నారు అమ్మవాళ్లు అని ఈసడించుకుంది మనసులో లలిత.

ఒక రోజు స్కూలుకెళ్లాడానికి తయారవుతుంది లలిత. ఎప్పుడొచ్చాడో వెనుకనుండి వాటేసుకుని బలంగా తనవేపు త్రిప్పుకొని చటుక్కున లలిత పెదాలు చుంబించాడు రవి. ఊహించని ఆ సంఘటనకు ఉలిక్కిపడింది లలిత. ఒక్కసారి విదిలించుకొని చిరాకుపడుతూ పుస్తకాలు తీసుకొని చరచరా వెళ్లిపోయింది. చెప్పులయినా వేసుకోకుండా. ఆ చెప్పులొకటి ఇంతెత్తున? అవేసుకొని టక్కుటక్కుమని తిర



# అన్నిమతాలూనావే

అంటోంది అనితా అయూబ్.

ఆమె మెడలో ఓ చైన్ ఉంది. ఆ చైన్‌లో 'క్రాస్', 'అల్లా', 'ఓం'— ఈ మూడూ వుంటాయి. 'అల్లా' పాకిస్తాన్‌లోనూ, 'క్రాస్' లండన్‌లోనూ, 'ఓం' ఇండియాలోనూ సంపాదించింది.

అందరు దేముళ్ళూ 'అన్ని మతాలతో సమానమని సాటి చెప్పడానికే తాను ఆ చైన్‌ను ధరిస్తున్నానని' చెప్పింది.

గాలంటాడు. తనవద్దకొచ్చే మగస్నేహితులతో మాట్లాడుతూ కూర్చోమంటాడు. ఆ వెధవలు తనను తినేసేలా చూడడం! ఏమి సంస్కారమో! మరది, మామయ్య గురించి చికాకుగా అనుకుంది లలిత.

ఈ చదువైనా త్వరగా అయిపోతే బాగుణ్ను. ఏదో ఒక ఉద్యోగం చూసుకొని ప్రశాంతంగా బ్రతకొచ్చు అమ్మా, తమ్ముళ్లతో. ఈ పురుషాధిక్య సమాజంలో నిశ్చింతగా బ్రతకడం కష్టమే అనుకుందామె విరక్తిగా.

స్కూలులో కొత్తపోలేదు. చేరి సంవత్సరం కావస్తున్నా అదో చిరాకు. ఇంట్లో చీటికి మాటికి ముట్టుకొని కవ్వించే ఈ మామయ్య ప్రవర్తన ఒకటి. అమ్మ ఏమి అనదేం! మామయ్య వెళ్ళగొడ్తాడని భయమా! అనుకుంది లలిత.

ఎస్.ఎస్.ఎల్.సి. సంవత్సరాంతపు పరీక్షలు జరుగుతున్నాయి లలితకు. చదువుకుంటూ కూర్చుంది. అర్ధరాత్రి కావస్తుంది. సెకండ్ షిఫ్ట్ నుంచి వచ్చాడు రవి. పిల్లిలా మెల్లగా వచ్చి లలిత ప్రక్కన కూర్చున్నాడు. ఉలిక్కిపడ్డది లలిత. భుజాలపై చేతులేసి తను ప్రక్కపై వాలి తనమీదకు లాక్కున్నాడు లలితను. ''అమ్మ! రామూ... రాజూ'' అంటూ అరిచింది.

ఎవరూ రాలేదు. ''నన్నొదులు మామయ్య నీకు దణ్ణం పెడతాను. నన్ను నాశనం చేయకు. ఎంతో పవిత్రంగా బ్రతకాలనుకున్నా నన్ను మలినం చేయకు మామయ్యా!'' అంటూ ప్రార్థించింది లలిత. ఆ రాక్షసుడికి లలిత మాటలు తమాషాగా తోచాయి. పవిత్రమేమిటి ఈ రోజుల్లో దీని బొంద, ఏంటో పొగరు దీనికి? ఏదో గొప్ప ఫోజు. నలిపిపారేస్తే కాని గర్వభంగము కాదు అనుకుని వడిసిపట్టుకున్నాడు ఒక్కసారి గొళ్ళెం తీసి బయటకు వెళ్ళబోతున్న లలితను.

కెవ్వుమంది లలిత. తన దుస్థితికి ఏడుపొచ్చింది. ఒంటరిగా ఎక్కడకు పారిపోతుంది తను! ఎన్ని కలలు కన్నది తను? పెళ్లిచేసుకొని పతివ్రతలా జీవించాలనుకొంది! నాన్న చెప్పిన పతివ్రతల కథలకనుగుణంగా బ్రతుకుదామనుకున్నది! శీలవతిగా బ్రతకాలనే తన ఆశయాలకోసం నిప్పులాంటి అమ్మ శీలం పోగొట్టుకున్నది. తను చదువుకున్న ఊర్లో కొందరు రౌడీ వెధవల వల్ల అయినా పరాయి మొగవాడెవరో నాశనం చేయడం లేదు తనను. చిన్నప్పటినుంచి పెంచి పోషించిన తన మామయ్యే తనపై అఘాయిత్యం చేస్తున్నాడు. తనమాట వినకపోతే మీ బాగోగులు ఇక చూడనని బెదిరిస్తూ ఇలా ఎక్కడన్నా జరుగుతుందా! అసలు వీడు పెళ్ళిమాత్రం చేసుకోడు తనను. వచ్చిన దగ్గర నుండి చూస్తున్నది గదా! అతని ప్రవర్తనను. ఎంతమంది ఆడవాళ్లనో బట్టలు మార్చినట్టు మారుస్తున్నాడు. అంతే రుచి చూపి వదిలేస్తాడు. తన పాతివ్రత్యపు ఆశలు ఆశయాలు రవి మామయ్య కామాగ్నిలో కాలిపోతూ ఉంటే నిస్సహాయంగా మూగగా రోదిస్తూ ఉండిపోయింది. పతివ్రతలా లేని పతిత — లలిత.

ఉరుములూ, మెరుపులతో వానకురుస్తోంది. ఎక్కడో పిడుగుపడ్డట్లుంది. ఆ ధ్వనికి గతంలోంచి, వర్తమానంలోకి వస్తూ, గట్టిగా చెవులు మూసుకుంది లలిత.